క్లుప్తంగా

వసతులు కల్పిస్తాం: డీఎం



బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో అన్ని వసతులు కల్పిస్తామని ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి అన్నారు. బుధవారం బస్టాండ్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు బస్టాండ్‌లో అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. ఆర్టీసీ స్థలాన్ని ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బియ్యం అందజేత



పాలకుర్తి : మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి బుధవారం అనంతుల వెంకటేశ్వర్లు, హమాలీలు కలిసి 125 కిలోల బియ్యం అందజేశారు. హమాలీలు యాట రాజు, దామెర రాములు, అనుముల కుమార్, రాజు, మధు, ఎల్లయ్య, కర్ణాకర్, సదాచారి, మల్లయ్య, యాకూబ్ ఉన్నారు

బీఆర్ఎస్ సంబురాలు



కొడకండ్ల : బీఆర్ఎస్ ఆందోళనతో విద్యుత్ చార్జీల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవడంతో బుధవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ రాము, వెంకటేశ్వర్‌రావు, సోమరాములు, అభిమన్ గాంధీ, రాజిరెడ్డి, మహేష్, షన్నా, రణధీర్, లింగయ్య, హరీష్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు తిరస్కరణపై హర్షం



దేవరుప్పుల : విద్యుత్ చార్జీల పెంపును ఎలక్ట్రికల్ రెగ్యులరైజేషన్ కమిషన్ (ఈఆర్‌సీ) తిరస్కరించడంతో బీఆర్ఎస్ మండల కార్యాలయం ఎదుట ఆ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో బుధవారం బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశం, కొల్లూరి సోమయ్య, చింత రవి, నాయకులు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి



స్టేషన్‌ఘన్‌పూర్: శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ స్వరూపారాణి



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, పాల్గొన్న అధికారులు

● డీపీఓ స్వరూపారాణి

స్టేషన్‌ఘన్‌పూర్: సమగ్ర ఇంటింటి సర్వేను పారదర్శకంగా చేపట్టాలని డీపీఓ స్వరూపారాణి అన్నారు. ఈ మేరకు ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఘన్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించాల్సి ఉందని, శిక్షణలో తెలిపే అంశాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని సూచించారు. సర్వేలో నవంబర్ ఒకటి నుంచి 5వ తేదీ వరకు ఇంటింటి వెరిఫికేషన్, 6 నుంచి 18 వరకు సమగ్ర సర్వే, 19 నుంచి 27 వరకు డేటా ఎన్‌రోల్‌మెంట్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో 150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్, పది మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ పనిచేస్తారని చెప్పారు. క్షేత్రస్థాయిలో సర్వేను బాధ్యతగా చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే శిక్షణ పరిశీలన

సమగ్ర ఇంటింటి సర్వేను బాధ్యతగా చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ సూచించారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర ఇంటింటి సర్వేపై ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు బుధవారం నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఇంటింటా సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీన ఇంటి యజమానుల జాబితాలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంఈఓ వెంకట్‌రెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాస్‌రావు, ఏపీఓ కృష్ణ పలువురు పాల్గొన్నారు.

6నుంచి సమగ్ర సర్వే

పాలకుర్తి టౌన్ : సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, కుల గణన సర్వేను నవంబర్ 6వ తేదీనుంచి చేపట్టనున్నట్లు డీఆర్‌డీఓ పీడీ, మండల ప్రత్యేకాధికారి వసంత తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిటెంట్లకు సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ఒక్క టీంకు 150 గృహాలు కేటాయించామని తెలిపారు. నవంబర్1,2 తేదీలో టీం లీడర్లు ఇళ్లను గుర్తించాలన్నారు. రోజుకు 10 ఇళ్లను సర్వే చేయాలన్నారు. ఎంపీడీఓ రాములు, తహసీల్దార్, ఎంపీఓ రవీందర్ పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు ప్రత్యేక శిక్షణ

దేవరుప్పుల : సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుశీల సూచి0చారు. బుధవారం మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ ఎం.మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీఓ సురేష్‌కుమార్, తహసీల్దార్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

● డీసీపీ రాజమహేంద్రనాయక్



పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న డీసీపీ

స్టేషన్‌ఘన్‌పూర్: పోలీసులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ పోలీస్‌కానిస్టేబుల్ వివరాలు తెలుసుకోవడంతోపాటు స్టేషన్‌లోని రిజిస్టర్లు, రికార్డులు, పెండింగ్ కేసులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి ఏసీపీ, సీఐతో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో వ్యవహరించాలన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, సైబర్ క్రైమ్‌పై దృష్టి సారించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ జి.వేణు, ఎస్ఐలు వినయ్‌కుమార్, రమేష్ ఉన్నారు.

ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలి



ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఏఎస్ఓ

రఘునాథపల్లి : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నమోదును పక్కగా చేయాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు ఏఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి సూచనలు ఇచ్చారు. మండలంలోని సేయింట్ అల్ఫోన్, సేయింట్ మేరీ, మోడల్ స్కూల్, సరస్వతి శిశుమందిర్, జాఫర్‌గూడెం, ఖిలాషాపూర్ పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూడీఐఎస్ఈ, ఏపీఏఆర్ ద్వారా విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో కచ్చితమైన అంశాలతో సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. దీంతో భవిష్యత్‌లో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు ఉండకుండా క్లుప్తంగా, నిక్షిప్తంగా సమాచారం ఉండడమే కాకుండా కావాల్సిన సమయంలో తొందరగా క్రోడీకరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ సమ్మయ్య, సీఆర్‌పీ కనుకయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లో అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న విజయపాల్‌రెడ్డి

జనగామ : విద్యార్థులు చదువులో రాణిస్తూనే.. రేపటి భవిష్యత్ కోసం అన్ని రంగాల్లో అవగాహన పెంచుకోవాలని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డి.విజయపాల్‌రెడ్డి అన్నారు. సీజేఐటీలో రెండు రోజుల పాటు నిర్వహించే 'టాస్క్' సదస్సును ఆయన బుధవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీ పరీక్షల్లో పాల్గొనే ఫైనలియర్ బీటెక్ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన, శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని చిన్న ఉద్యోగం నుంచి సివిల్ సర్వీసెస్ వరకు విజయవంతంగా ముందుకు వెళ్లొచ్చని చెప్పారు. 'టాస్క్' నిర్వాహకులు బి.దినేష్ ఆధ్వర్యాన కాంపిటీటివ్ పరీక్షల సమయంలో మానసిక ధైర్యం, మెలకువలను నేర్పించారు. కళాశాల ట్రెయినింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధ్యాపకులు టి.అషెర్, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

స్టేషన్‌ఘన్‌పూర్ : చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎస్సీలకు చట్టాలపై అవగాహన కల్పించే లక్ష్యంగా హరిజన వాడల్లో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ జి.వేణు, ఆర్ఐ సతీష్, కార్యదర్శి భవాని, నాయకులు మల్లేశం, యాదగిరితో పాటు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

పౌరులు తమ హక్కును పొందాలి

తరిగొప్పుల : సమాజంలోని పౌరులు తమ హక్కులను పొందాలని తహసీల్దార్ నాగేశ్వరచారి అన్నారు. మండలంలోని భోజ్యాతండా గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ అబ్బయ్య, మాజీ ఎంపీటీసీ భూక్య జుంలాల్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రమాదరహిత సేవలే లక్ష్యం

● ట్రాన్స్‌కో డీఈ రాంబాబు



స్టేషన్‌ఘన్‌పూర్: విద్యుత్ ప్రమాద రహిత సేవలందించడమే లక్ష్యమని ఎన్పీడీసీఎల్ ఘన్‌పూర్ డీఈ వై.రాంబాబు అన్నారు. పాంనూర్‌లో బుధవారం పర్యటించిన ఆయన ఎస్ఎస్ 36/25 కేవీఏ గద్దె తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని గుర్తించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచడమే కాకుండా ఏబీ స్విచ్ తదితర పరికరాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రణాళిక ప్రకారం పనులు చేయిస్తూ విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో నివారిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ శివకుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ పెద్దిరెడ్డి, లైన్‌మెన్ లక్‌పతి తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయంగా ఎదుర్కోలేక కేసులు'



కోర్టుకు హాజరైన సీపీఎం నాయకులు

జనగామ రూరల్ : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఎం నాయకులను రాజకీయంగా ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తమపై ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించారని జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. కాగా బుధవారం హనుమకొండలోని ఎస్సీ, ఎస్టీ కోర్టుకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఏసీ రెడ్డి వర్ధంతి సభ జరుగుతుండగా కావాలని కక్ష పూరితంగా గొడవలు సృష్టించి 14మందిపై కేసులు పెట్టించారని అన్నారు.

నిత్యావసరాల ధరల పెంపుతో భారం

బచ్చన్నపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరాల ధరలను పెంచుతూ సామాన్యులపై అధిక భారం మోపుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేటలో రావుల రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, బాలఃనారాయణ, ఎల్లయ్య, అశోక్, బలరాంలు, వెంకటమ్మ, రాములు, రాజు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

'నీటి విడుదలపై నిర్లక్ష్యం తగదు'

దేవరుప్పుల : పంటల సాగుకు నీరు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్ విమర్శించారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో బండ్లగూడెం నుంచి నవాబుపేట రిజర్వాయర్ నీటిని మండలంలోని నీర్మాల దుగ్గిం చెరువులో మళ్లించేందుకు కాల్వ మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఇంటి వెంకటరెడ్డి, మునుగొండ యాదయ్య, మేడ ఉప్పలయ్య, చాట్ల బాలనర్సయ్య, కొప్పుల భాస్కర్, ఎండీ షాబుద్దీన్, ఎండీ షరీఫ్, చింతల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

పెద్దబాయితండాలో డీఎల్‌పీఓ విచారణ



విచారణ చేస్తున్న డీఎల్‌పీఓ వెంకట్‌రెడ్డి

కొడకండ్ల : మండలంలోని పెద్దబాయితండా గ్రామ పంచాయతీలో చోటుచేసుకొన్న ఉదంతంపై బుధవారం డీఎల్‌పీఓ వెంకట్‌రెడ్డి విచారణ చేపట్టారు. జీపీ భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లు చెల్లించేందుకు గ్రామ ప్రత్యేకాధికారి (ఎంపీడీఓ), పంచాయతీ కార్యదర్శి రూ.2లక్షలు ఇస్తేనే బిల్లు ఇస్తామంటూ మనోవేదనకు గురి చేస్తూ బిల్లు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మాజీ సర్పంచ్ వాంకుడోత్ సునీతరమేశ్ దంపతులు జీపీ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాతో ధర్నా నిర్వహించిన విషయంపై కలెక్టర్ స్పందించి విచారణ చేయించారు. గ్రామ పంచాయతీకి రిజిస్టర్ చేయించిన 157 సర్వే నంబర్‌లోని ఆరు గుంటల స్థలంలో నిర్మాణం చేయకుండా 186 సర్వే నంబర్‌లో నిర్మించినందున బిల్లు నిలుపు చేయడం జరిగిందని, భవనం నిర్మించిన స్థలాన్ని గ్రామ పంచాయతీ పేరిట రిజిస్టర్ చేసినట్లయితే ఉన్నతాధికారులకు తెలిపి బిల్లు చెల్లించడానికి అభ్యంతరం లేదని గ్రామ ప్రత్యేక అధికారి నాగేశాద్రిసూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చింత రాజు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చిల్పూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లావణ్య



రఘునాథపల్లిలో..

చిల్పూరు : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి అన్నారు.మండలంలోని మల్కాపూర్, నష్కల్ గ్రామల్లో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఐకేపీ ఏపీఎం ఈద రమేశ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో 30 వరకు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు రమాదేవి,గట్టు శ్రీనివాస్, ఏఓ నజీరుద్దిన్, ఏఈఓలు నర్సింహులు, వినయ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ యశ్వంతరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సురేష్, రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఊరడి సతీష్, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజిరెడ్డి, కర్ణకంటి స్వప్నవెంకటేష్ ఉన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

రఘునాథపల్లి : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. మండలంలోని కురచపల్లి, కోమల్ల, బాణాజీపేట, ఫతేషాపూర్ గ్రామాల్లో బుధవారం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. డైరెక్టర్లు కుమార్, శ్రీలతరెడ్డి, తహసీల్దార్ మోహీబీన్‌ముస్తాపా, ఏపీఎం సారయ్య, సీసీ రీనావతి, నాయకులు వరలక్ష్మీనరేందర్, ప్రకాశ్, మంజుల, రవి, హయత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో నాయబ్ తహసీల్దార్ మృతి




నవీన్‌కుమార్ (ఫైల్)

దేవరుప్పుల : స్థానిక తహసీల్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్(డీటీ)గా విధులు నిర్వర్తిస్తున్న దొపతి నవీన్‌కుమార్ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో బుధవారం మృతి చెందారు. ఆయన మృతదేహం వద్ద తహసీల్దార్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల మాజీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, సిబ్బంది, యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యతోపాటు పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు.

కలెక్టర్ నివాళి

జనగామ : దేవరుప్పుల మండల నాయబ్ తహసీల్దార్ డి.నవీన్‌కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



రాజశేఖర్(ఫైల్)

చిల్పూరు : మండలంలోని పల్లగుట్టకు చెందిన మ్యాక కుమారస్వామికి కుమారుడు రాజశేఖర్(28), కూతురు ఉన్నారు. కూలీ పనులతో కుటుంబం గడువకపోవడంతో నాలుగేళ్ల హైదరాబాద్‌కు వెళ్లారు. కుమారునికి ఓ కంపెనీలో ఉద్యోగం దొరికింది. దీంతో కొంత మేర ఇబ్బందులు తొలగిపోయాయి. కానీ దీపావళికి స్వగ్రామానికి పోదామని తల్లిదండ్రులకు మంగళవారం తెలిపిన కుమారుడు అదే రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

పాలకుర్తి టౌన్ : గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మహేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. మంగళవారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒడిశా రాష్ట్రానికి చెందిన పైడా సురేష్ అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై 22 కిలోల గంజాయిని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. భద్రాచలానికి చెందిన సోడా రవి వద్ద గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తుండగా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కరపత్రం ఆవిష్కరణ

పాలకుర్తి టౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహావిష్కరణను నవంబర్ 5న విజయవతం చేయాలని కమిటీ బాధ్యులు మాచర్ల సారయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట : కొన్నె గ్రామానికి చెందిన బుచ్చిమల్ల ఎల్లయ్య కుమారుడు వరుణ్‌కు కాలు విరుగగా ఆస్పత్రి ఖర్చులకు అదే గ్రామ సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ బుధవారం రూ.5వేల ఆర్థికసాయాన్ని అందించారు.

మార్కెట్‌కు నాలుగురోజులు సెలవులు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, కార్యదర్శి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

యువత వ్యసనాలకు బానిస కావొద్దు



లింగాలఘణపురం : యువకులు వ్యసనాలకు బానిస కావొద్దని ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ కోరారు. బుధవారం జీడికల్‌లో పోలీసు కళా జాగృతి బృందం ఆధ్వర్యంలో నూతన చట్టాలు, సైబర్ క్రైమ్, మూఢనమ్మకాలపై, మ్యాజిక్ షోలతో కళా ప్రదర్శనలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ కానిస్టేబుల్ నవీన్‌కుమార్, కళా బృందం ఇన్‌చార్జ్ నాగమణి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసు, నారాయణ, విక్రమ్, రాజు, చిరంజీవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఓటరుగా నమోదు చేసుకోవాలి

దేవరుప్పుల : అర్హులైన ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంఈఓ కళావతి తెలిపారు. నవంబర్ 6వ తేదీ వరకు ఓటు నమోదుకు గడువు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలో మూడేళ్ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులతోపాటు ప్రైవేటు పాఠశాలలోనూ ఇదే సర్వీసు కలిగి పీఎఫ్ అర్హత ఉన్న ఉపాధ్యాయులు తహసీల్దాల్ కార్యాలయంలో తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.

నిధులు విడుదల చేయాలి

పాలకుర్తి : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల నిధులు విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కలెక్టర్, డీఈఓ చొరవ తీసుకుని నిధులను విడుదల చేయించాలని ఆయన కోరారు.

'సహస్ర కిడ్స్'లో దీపావళి సంబురాలు



జనగామ : జనగామ జిల్లా కేంద్రంలోని సహస్ర కిడ్స్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి సంబురాలు చేసుకున్నారు. ప్రిన్సిపాల్ కీర్తిసమత ఆధ్వర్యాన వేడుకలను జరుపుకున్నారు.

సాఫ్ట్‌బాల్ స్టేట్‌మీట్‌కు షరీఫ్‌కుమార్ ఎంపిక



దేవరుప్పుల : కోలుకొండ హైస్కూల్ విద్యార్థి మాచర్ల షరీఫ్‌కుమార్ సాఫ్ట్‌బాల్ స్టేట్‌మీట్‌కు ఎంపికైనట్టు హెచ్ఎం అమృతం విష్ణు తెలిపారు. నవంబర్ 2న మెదక్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్న షరీఫ్‌కుమార్‌ను బుధవారం అభినందించారు. అనంతరం ఎంపిక పత్రాన్ని సాఫ్ట్‌బాల్ స్పోర్ట్స్ సెక్రటరీ భగత్ అందజేశారు.

విద్యార్థినులకు అవగాహన

చిల్పూరు : ఏదైనా సమస్య, అనుమానం వచ్చినా వెంటనే డయల్-100కు ఫోన్ చేయాలని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ విద్యార్థినులతో అన్నారు. మండలంలోని రాజవరం పంచాయతీ పరిధిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఎస్ఓ ప్రశాంతి అధ్యక్షతన పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు.

బదిలీలు, పదవీ విరమణ సహజం

కొడకండ్ల : ఉద్యోగికి బదిలీలు, పదవీ విరమణ సహజమని డీఈఓ రాము అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎస్ఏగా పనిచేసిన జక్కుల ప్రభాకర్ బుధవారం పదవీ విమరణ చేశారు. ప్రభాకర్‌విజయమ్మ దంపతులను డీఈఓతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. ఇన్‌చార్జ్ ఎంఈఓ గ్రేస్‌ఖజీయారాణి తదితరులు పాల్గొన్నారు.

2నుంచి కార్తీక మాసోత్సవాలు

● సోమేశ్వర ఆలయంలో ప్రతీ సోమవారం లక్ష దీపోత్సవం

పాలకుర్తి టౌన్ : సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నవంబర్ 2వ తేదీ నుంచి నెలరోజుల పాటు కార్తీక మాసోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు బుధవారం తెలిపారు. ప్రతీ రోజు దీపోత్సవం, ప్రతీ సోమవారం లక్ష దీపోత్సవం సాయత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు, 15న కార్తీక పౌర్ణమి రోజు అఖండ జ్యోతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు. దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు దీపాలు వెలిగించేందుకు ప్రమిదలు, ఒత్తులు, నూనె దేవస్థానం అందస్తోందని తెలిపారు. ప్రతి రోజు ఆలయంలో నిర్వహించే దీపోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని ఈఓ కోరారు.

వైభవంగా సోమేశ్వర స్వామి మాస కల్యాణం

మాస శివరాత్రి సందర్భంగా చండికా అమ్మవారి ఆలయంలో బుధవారం చండికాసమేత శ్రీసోమేశ్వర స్వామివారికి మాస కల్యాణం నిర్వహించారు. ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు, అర్చకులు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నిక



ఎండీ షబానా

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన ఎండీ షబానా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇటీవల భద్రాది కొత్తగూడెంలో జరిగిన ఐద్వా రాష్ట్ర మహాసభల్లో సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం..

తరిగొప్పుల : యూటీఎఫ్ మండల కార్యవర్గ కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గంగుల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆవుల అమర్‌నాథ్, కోశాధికారిగా తేజావత్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శివప్రసాద్, సుమలత, కార్యదర్శులుగా హేమలత, రాజు, బొడ్డు మహేందర్, అనిత ఎన్నికయ్యారు.

వైద్యకళాశాలకు పార్థివదేహం అప్పగింత



జనగామ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేటకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు, దివంగత మంత్రి కిష్టయ్య సతీమణి లక్ష్మి 90) బుధవారం అనారోగ్యంతో మృతిచెందింది. కాగా కుటుంబ సభ్యులు ఆమె పార్థివ దేహాన్ని జనగామ మెడికల్ వైద్యకళాశాలకు అప్పగించారు. జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ గోపాల్ రావు, అనాటమీ విభాగం ప్రొఫెసర్, డాక్టర్ మానస, జితేందర్, బంధుమిత్రులు, కురుషద్ పాషా, ప్రేమ, రిటైర్డ్ కల్నల్ భిక్షపతి, అసోసియేషన్ అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, సలహాదారులు ఆడెపు రాజేంద్ర ప్రసాద్, దళపతి, తాటిపల్లి జనార్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.